ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 24.08.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. తమ దేశం, రష్యా మధ్య యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న ప్రపంచ దౌత్య ప్రయత్నాలలో భాగంగా తాను భారతదేశం సందర్శించబోవడం కీలకమైన ప్రభావాన్ని చూపుతుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ అన్నారు.

2. వాషింగ్టన్ డీసీలోని పెంటగాన్‌లో అమెరికా రక్షణ శాఖ మంత్రి లాయిడ్ ఆస్టిన్‌తో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిన్న రాత్రి ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు.

3. ఛత్తీస్‌గఢ్‌లో మూడు రోజుల పర్యటన కోసం కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న రాత్రి రాయ్‌పూర్ చేరుకున్నారు.

4. భారత ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియలో ప్రవేశపెట్టిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని జమ్మూ కాశ్మీర్ ముఖ్య ఎన్నికల అధికారి PK పోల్ ఓటర్లను కోరారు.

## REV. PM - UKRAINE VISIT

తమ దేశం , రష్యా మధ్య యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న ప్రపంచ దౌత్య ప్రయత్నాలలో భాగంగా తాను భారతదేశం సందర్శించబోవడం కీలకమైన ప్రభావాన్ని చూపుతుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలో దిమిర్ జెలెన్స్కీ అన్నారు. ప్రధా నమంత్రి నరేంద్ర మోదీతో నిన్న ఉక్రెయిన్ రాజధాని కీవ్ లో జరిగిన ద్వైపాక్షిక చర్చల సందర్భంగా భారత్

రావాల్సిందిగా జెలెన్స్కీని ఆహ్వానించిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నరేంద్రమోదీతో ద్వైపాక్షిక సమావేశం అనంతరం ఉక్రెయిన్ అధ్యక్షుడు భారత మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ద్వైపాక్షిక చర్చల సందర్భంగా , ఉక్రెయిన్, రష్యాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని పరిసమాప్తం చేసే మార్గాలను వెతకడానికి సత్వరం కలిసి చర్చించాలని, 2022 ఫిబ్రవరిలో ఇరు దేశాల మధ్య ఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి భారతదేశం శాంతి పక్షాన ఉందని ఈ సందర్భంగా జెలెన్స్కీతో నరేంద్రమోదీ చెప్పారు. రెండవ ఉక్రెయిన్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వడానికి కొన్ని ప్రపంచ దక్షిణాది దేశాలలో భారతదేశాన్ని వోలోదిమిర్ జెలెన్స్కీ ప్రతిపాదించారు . తన ఆలోచనను నరేంద్రమోదీకి తెలియజేశారు. జూన్‌లో స్విట్జర్లాండ్‌లోని లూసర్న్ సమీపంలోని రిసార్ట్ లో ప్రారంభ శాంతి శిఖరాగ్ర సమావేశం జరిగింది . ఇందులో ఉక్రెయిన్‌లో శాంతిని పునస్థాపించడంపై మాత్రమే దృష్టి సారించేందుకు 90 కంటే ఎక్కువ దేశాలు , ప్రపంచ సంస్థలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కారాన్ని కనుగొనేందుకు అన్ని వాటాదారులతో సన్నిహితంగా మెలుగుతామని భారత్ పేర్కొంది. కాగా, గతంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో శిఖరాగ్ర చర్చలు జరిపిన తర్వాత నరేంద్రమోదీ ఉక్రెయిన్‌లో దాదాపు తొమ్మిది గంటల పాటు పర్యటన జరి పారు. రాష్ట్రాల సార్వభౌమాధికారం , ప్రాదేశిక సమగ్రతను గౌరవించడం పట్ల భారతదేశానికి గల గట్టి నిబద్ధతను కూడా నరేంద్రమోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ జాతీయ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతకు భారతదేశం మద్దతు ఇస్తుందని , ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ఐక్యరాజ్య సమితి చార్టర్‌ను సమానంగా గౌరవించాలని ఈ సందర్భంగా వోలోదిమిర్ జెలెన్స్కీ అన్నారు.

NSD

**RAJNATH - US VISIT**

వాషింగ్టన్ డీసీలోని అమెరికా రక్షణ శాఖ భవనం పెంటగాన్‌లో ఆ దేశ రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్‌తో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిన్న రాత్రి ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ద్వైపాక్షిక రక్షణ సహకారం , పారిశ్రామిక సహకారం , ప్రాంతీయ భద్రత ,ఇతర అంతర్జాతీయ సమస్యలపై వారు విస్తృత చర్చలు జరిపారు. గత సంవత్సరం ఆమోదించిన భారతదేశం-

అమెరికా రక్షణ పారిశ్రామిక ప్రణాళికలో గుర్తించిన రంగాల లో భారతదేశంలోని వివిధ సహ-అభివృద్ధి, సహ-ఉత్పత్తి అవకాశాలను ఈ సమావేశంలో రాజ్ నాథ్ సింగ్ ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశం , అమెరికా మధ్య సామాగ్రి ఏర్పాటు కు భద్రత (సోసా) ఒప్పందం కుదరడం పట్ల మంత్రులిద్దరూ సంతోషం వ్యక్తం చేశారు. వాషింగ్టన్ DCలో గురువారం సంతకం చేసిన SOSA ఒప్పందం రెండు దేశాల రక్షణ పారిశ్రామిక వ్యవస్థలు కలిసి పనిచేయడానికి ప్రోత్సహిస్తుంది. సరఫరా గొలుసు సుస్థిరతను పెంచుతుంది. కాగా, ఇరు దేశాల మధ్య లైజన్ ఆఫీసర్ల విస్తరణకు సంబంధించి న ఒప్పందంపై సంతకాలు జరిగాయని రక్షణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.

NSD

**AMIT SHAH – CHHATTISGARH**

ఛత్తీస్‌గఢ్‌లో మూడు రోజుల పర్యటన నిమిత్తం కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న రాత్రి రాయ్‌పూర్ చేరుకున్నారు. మావోయిస్టుల వ్యతిరేక కార్యకలాపాలపై ఈరోజు ఆయన అధ్యక్షతన పలు సమావేశాలు జరగనున్నాయి. ఈ ఉదయం రాయ్‌పూర్ జిల్లాలోని చంపారన్ పట్టణంలోని మహాప్రభు వల్లభాచార్య ఆశ్రమాన్ని అమిత్ షా సందర్శిస్తారు. ఆ తర్వాత, అంతర్రాష్ట్ర సమన్వయంపై చత్తీస్‌గఢ్ , దాని పొరుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డిజిపి ల సమావేశానికి ఆయన అధ్యక్షత వహిస్తారు. ఆ తర్వాత రాష్ట్రంలోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో భద్రత , అభివృద్ధిపై స మీక్ష నిర్వహిస్తారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఛత్తీస్‌గఢ్‌లో యాంటీ నక్సల్స్ కార్యకలాపాలు ముమ్మరం అయ్యాయి. రాష్ట్రంలో ఈ ఏడాది ఇప్పటి వరకు 142 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు చంపివేశాయి. రాయ్‌పూర్‌లో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో కార్యాలయాన్ని రేపు ఉదయం అమిత్ షా ప్రారంభిస్తారు . సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. అనంతరం ఛత్తీస్‌గఢ్‌లో సహకార రంగం విస్తరణపై ఆయన అధ్యక్షతన సమావేశం జరగనుంది.

NSD

**J&K CEO**

భారత ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియలో ప్రవేశపెట్టిన సాంకేతిక పరిజ్ఞాన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని జమ్మూ కాశ్మీర్ ఎన్నికల ముఖ్య అధికారి PK పోలే ఓటర్లను కోరారు. మొబైల్ ఓటర్ ఫ్రెండ్లీ అప్లికేషన్‌లను వినియోగించుకోవాలని , అసెంబ్లీ ఎన్నికల్లో చురుగ్గా పాల్గొ వాలని సీఈఓ ఓటర్ల కు విజ్ఞప్తి చేశారని మా జమ్మూ ప్రతినిధి తెలియజేస్తున్నారు. ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులు , రాజకీయ పార్టీలు కూడా ఈ సేవలను వినియోగించుకోవాలని పో లే కోరారు. దేశవ్యాప్తంగా ఉన్న ఓటర్లకు ఓటింగ్ అనుభవం సులువుగా, సాఫీగా ఉండేలా చూసేందుకు CVIGIL, నో యువర్ క్యాండిడేట్, సువిధ, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌తో సహా అనేక మొబైల్ యాప్‌లను భారత ఎన్నికల సంఘం ప్రారంభించిన సంగతి తెలిసిందే.

NSD

**PIYUSH GOYAL-VIKSIT BHARAT**

అభివృద్ధి చెందిన దేశాలు మాంద్యం , అధిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటుండగా ఈనాడు భారతదేశం ప్రపంచంలో విలువైన స్థానంలో ఉందని కేంద్ర వాణిజ్య , పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. భారతదేశం ఎడారిలో ఒయాసిస్ లాంటిదని అన్నారు. నిన్న ముంబైలో జరిగిన భారత చార్టర్డ్ అకౌంటెంట్స్ ఇన్‌స్టిట్యూట్ కి చెందిన వెస్ట్రన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ ( WIRC) 38వ ప్రాంతీయ సదస్సులో భారతదేశ ఆర్థిక అభివృద్ధి భవిష్యత్తు పథాన్ని వివరిస్తూ "వికిత్ భారత్ @ 2047 - ది రోడ్ మ్యాప్"పై గోయల్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , ఇటీవల అంతర్జాతీయ ద్రవ్యనిధి IMF భారతదేశ వృద్ధి రేటును 7 శాతంగా సూచిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో యుద్ధాలు జరుగుతున్నప్పటికీ, భారతదేశ ఆర్థిక వ్యవస్థ , ఎగుమతులు వృద్ధి చెందుతున్నాయని గోయల్ అన్నారు. దిగుమతులు కూడా పెరుగుతున్నాయని , ఇది ఆర్థిక శ్రేయస్సు , డిమాండ్‌ను సూచిస్తోందని , ఇది పెట్టుబడులను ప్రోత్సహిస్తుంద ని, దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టిస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు.

NSD

**SHIVRAJ - KISAN SAMVAD**

రైతుల ఆదాయం రెట్టింపు చేసేందుకు పంట ఉత్పాదకత పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. పాట్నాలో నిన్న కిసాన్ సంవాద్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడం, కనీస మద్దతు ధరతో రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందించడం ద్వారా రైతులకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్రమోది తీసుకున్న కృతనిశ్చయాలను నెరవేర్చినట్టు చెప్పారు. వ్యవసాయంలో వాతావరణ మార్పు ప్రభావంపై చౌహాన్ మాట్లాడుతూ... అధిక పంట దిగుబడినిచ్చే విత్తనాలను, తక్కువ కాలంలో ఎక్కువ పంట నిచ్చే వంగడాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని వివరించారు. బీహార్ లో మొక్కజొన్న, తేయాకు, తేనె, కటార్ని వరి, తదితర పంటలు పండించి, వాటిని ఎగుమతి చేయడం ద్వారా మంచి లాభాలు పొందవచ్చునని కూడా వ్యవసాయ శాఖ మంత్రి రైతులకు తెలిపారు.

ఎన్.ఎస్.డి.

**DHANKHAR - CRIMINAL JUSTICE SYSTEM**

మూడు కొత్త నేర చట్టాలు వలసవాద చట్టాలను నిర్మూలించాయని, దేశంలో నేర న్యాయ వ్యవస్థను బలోపేతం చేశాయని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు. గుజరాత్ లోని గాంధీనగర్ లో నిన్న జాతీయ ఫొరెన్సిక్ సైన్స్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉద్దేశించిన ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ... సమకాలీన న్యాయ వ్యవస్థలో ఫొరెన్సిక్ సైన్స్ కున్న ముఖ్య పాత్ర గురించి చెప్పారు. ఫొరెన్సిక్ సైన్స్ అనేది కేవలం ఒక సాంకేతిక రంగం కాదని, నేర న్యాయ వ్యవస్థకు మూల స్తంభమని చెప్పారు. మన దేశ నేర న్యాయ వ్యవస్థ భారత ప్రజాస్వామ్యాన్ని నిర్వచిస్తుందని, ఒక దేశంగా ప్రజాస్వామ్య వృద్ధిని చాటిచెబుతుందని తెలిపారు. కాగా, అంతకుముందు ఉపరాష్ట్రపతి విశ్వవిద్యాలయంలో ఒక మొక్క నాటారు. తరువాత ఉప రాష్ట్రపతి అహ్మదాబాద్ లో గుజరాత్ విశ్వవిద్యాలయం ధర్మదమ్మ అంతర్జాతీయ మహాసభకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవ్ వ్రత్, ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఎస్.డి.

**NEPAL-BUS ACCIDENT**

నేపాల్ బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మహారాష్ట్రలోని జల్గావ్ జిల్లాకు చెందిన 24 మంది మృతదేహాలను ఈరోజు మన దేశం తీసుకురానున్నారు. మృతదేహాలను ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు తీసుకువచ్చి, అక్కడి నుంచి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ విమానంలో నాసిక్‌కు తరలించి న తర్వాత వారి కుటుంబాలకు అప్పగించనున్నారు. ఈ 24 మంది మృతి పట్ల మహరాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే సంతాపం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. కాగా, నేపాల్‌లోని తనహున్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అనేక మంది చనిపోవడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. నేపాల్ లోని భారత రాయబార కార్యాలయం బాధితులకు అన్ని విధాలా సహాయాన్ని అందజేస్తోందని సామాజిక మాధ్యమం పోస్ట్ లో నరేంద్రమోదీ తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రధఆనమంత్రి ఆకాంక్షించారు.

ఎన్.ఎస్.డి.

**IRAN-US**

అమెరికాతో ఉద్రిక్తత తగ్గించుకునేందుకు షరతులు వర్తిస్తాయని ఇరాన్ నూతన విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ చెప్పారు. నూతన విదేశాంగమంత్రిగా బాధ్యతలు చేపట్టాక మొదటిసారి జపాన్ మీడియాతో ఆయన మాట్లాడుతూ... ఇరాన్ అంతర్జాతీయ సంబంధాలను మామూలు స్థాయికి తెచ్చుకోవడానికి అమెరికా విధించిన ఆంక్షలను ఎత్తివేయవలసిన ప్రాముఖ్యత ఉన్నదని, పశ్చిమ దేశాలతో సంబంధాలను పునర్ నిర్మించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వివిధ ప్రపంచ భాగస్వాములతో సంబంధాలు మెరుగుపర్చుకోవడానికి ఇరాన్ లోని కొత్త ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అరాక్చీ తెలిపారు. అమెరికా – ఇరాన్ సంబంధాల గురించి ఆయన మాట్లాడుతూ... వాషింగ్టన్ తో ఉద్రిక్తతలు తగ్గించుకోవడానికి, 2015 నాటి అణు ఒప్పందాన్ని పునరుద్ధరించుకోవడానికి ఇరాన్ సిద్ధంగా ఉందని అన్నారు.

ఎన్.ఎస్.డి.

**SHUKLA MP-II 24.08.2024**

**REV. PM - UKRAINE VISIT**

Ukrainian President Volodymyr Zelenskyy has said that he looks forward to visiting India as it can be a key **influence** in the global diplomatic efforts to end the war between his country and Russia. Mr Zeleskyy's comments came after Prime Minister Narendra Modi, on his first trip to Ukraine, invited him to visit India during their bilateral talks in Kyiv yesterday. The Ukrainian president was addressing the Indian media persons after the bilateral meeting with Mr Modi. During the bilateral talks, Mr Modi told Mr Zelenskyy that both Ukraine and Russia should sit together without wasting time to find ways to end the ongoing war and that India had been on the side of peace since the beginning of the conflict in February 2022.

Ukrainian President proposed India among a handful of Global South countries for hosting the second Ukraine peace summit and conveyed his idea to Mr Modi. The inaugural peace summit was held at a resort near Lucerne in Switzerland in June that was attended by more than 90 countries and global institutions with a sole focus on bringing peace to Ukraine. New Delhi asserted that it will remain engaged with all stakeholders to facilitate a peaceful resolution to the Ukraine conflict. Mr Modi's nearly nine-hour visit to Ukraine came six weeks after he held summit talks with Russian President Vladimir Putin. Prime Minister Modi also asserted India's strong commitment towards respecting the sovereignty and territorial integrity of states. Mr Zelenskyy said India supports Ukraine's national sovereignty and territorial integrity and it is critical because everyone in the world must equally respect the UN Charter.

**Various Sources/0556**

**SHUKLA MP-I 24.08.2024**

**RAJNATH - US VISIT**

Defence Minister Rajnath Singh held a bilateral meeting with the US Secretary of Defense Lloyd Austin in Pentagon, Washington DC last night. They held wide-ranging discussions on bilateral defence cooperation, industrial collaboration, regional security and other international issues. During the meeting, Mr Singh highlighted the various co-development and co-production opportunities in India in the areas identified in the India-US Defence Industrial Cooperation Roadmap, which was adopted last year. Both the Ministers expressed happiness on the conclusion of the Security of

Supplies Arrangement (SOSA) between India and US. The SOSA signed on Thursday in Washington DC encourages the defence industrial ecosystems of both countries to work together, and enhances the supply chain resilience.

In a statement, Defence Ministry said, the two sides also welcomed the signing of the Memorandum of Agreement between India and US regarding the Deployment of Liaison Officers. India shall be accordingly deploying the first Liaison Officer to the Headquarters Special Operations Command in Florida, US. Both the Ministers appreciated the progress made in operationalising the Indo-Pacific Maritime Domain Awareness, a Quad initiative and lauded the ongoing efforts by India to enhance the Maritime Domain Awareness for the partners in the Indian Ocean Region. They also welcomed the ongoing Indian participation in the Combined Maritime Forces (CMF) and noted that India will deploy Indian Navy personnel in CMF's Combined Task Force 150 headquarters in 2025. Defence Minister Rajnath Singh and US Secretary of Defense Lloyd Austin commended the efforts of the India-US Defence Acceleration Ecosystem (INDUS-X) for establishing the Defence Innovation bridge between the two countries. They appreciated INDUS-X establishing robust networks across start-ups, industry, academia, and governments, accelerating the adoption of cutting-edge technologies and enhancing war-fighting capabilities of both sides. CB/**ANAND/0348**

**SHUKLA MP-I 24.08.2024**

**AMIT SHAH - CHHATTISGARH**

Union Home Minister Amit Shah arrived in Raipur last night on a three-day visit to Chhattisgarh. He will chair a series of meetings on anti-Naxal operations today. Mr Shah is scheduled to visit the ashram of Mahaprabhu Vallabhacharya in Champaran town of Raipur district this morning. Later, he will chair a meeting of Chief Secretaries and Directors General of Police (DGPs) of Chhattisgarh and neighbouring states on interstate coordination. He will then chair a meeting on security and development in Left Wing Extremism (LWE)-affected areas of the state. Anti-Naxal operations have intensified in Chhattisgarh since the BJP came to power in last year’s assembly elections. As many as 142 Naxalites have been killed by security forces in the state so far this year. Tomorrow, Mr Shah will inaugurate an office of the Narcotics Control Bureau in Raipur at 10:30 am and chair a review meeting. He will then chair a meeting on the

expansion of the cooperative sector in Chhattisgarh.

**Various Sources/0446**

**SHUKLA:MS MP-I 24.08.2024**
**J&K CEO**

Jammu and Kashmir Chief Electoral Office (CEO), P K Pole has urged the voters to leverage the technological features introduced by the Election Commission of India in the electoral process. Our Jammu correspondent reports that the CEO exhorted the voters to make use of the mobile voter friendly applications and ensure their active participation in the Assembly elections. Mr Pole also urged the candidates and political parties participating in the elections to utilize these services. The ECI has launched several mobile apps, including cVIGIL, Know Your Candidate, Suvidha, Voter Helpline App, among others to ensure that the voting experience for the electors all across the country is easy and smooth.

**N. GULSHAN RAINA/JAMMU/MAIL/0600**

**S N DAS::KR NP-I 23.08.2024**
**PIYUSH GOYAL-VIKSIT BHARAT**

Union Minister of Commerce and Industry, Piyush Goyal said that today India is in a prized position in the world while developed countries are facing recession and high inflation. He said that India is like an oasis in a desert. Mr Goyal was delivering an address today on "Viksit Bharat@ 2047 - The Road Map," outlining the future trajectory of India’s economic development, at the 38th Regional Conference of the Western India Regional Council (WIRC) of the Institute of Chartered Accountants of India (ICAI), in Mumbai. Speaking on the occasion, he informed that recently IMF has stated India's growth rate to be 7 per cent adding that he desired to see India’s growth in double digits. Mr. Goyal further stated that despite wars in various places across the globe, India's economy and exports are growing. He said that imports are also growing which indicate economic prosperity and demand, which will encourage investments and create more jobs in the country.

**<><>C PRARTHNA/ANKITA APTE/MUMBAI/MAIL/2230 HRS**

**SHUKLA:MS MP-I 24.08.2024**
**NEPAL-BUS ACCIDENT**

The bodies of 24 people belonging to Jalgaon district of Maharashtra who lost their lives in the Nepal bus accident will be brought back today.

The bodies will be brought to Gorakhpur in Uttar Pradesh, and from there, they will be transported to Nashik in an Indian Air Force aircraft, and then they will be handed over to their families. Maharashtra Chief Minister Eknath Shinde spoke to Union Home Minister Amit Shah and other senior officials about bringing the dead bodies back to Maharashtra. Mr. Shinde said that the Union Home Minister assured him of full support, and a special officer has been appointed to coordinate the whole process. Mr. Shinde expressed grief about the deaths of these 24 people and extended condolences to the grieving families. He also contacted the relief and rehabilitation officers in the state and the centre and took stock of the relief operation in Nepal.

**ANKITA APTE/MUMBAI/MAIL/0644**

**SHUKLA MP-I 24.08.2024**

**PM- NEPAL**

Prime Minister Narendra Modi has expressed grief over the loss of lives due to a road mishap in Tanahun district of Nepal. In a social media post, Mr Modi said that the Indian Embassy is providing all possible assistance to those affected. He expressed his condolences to the bereaved families and wished the injured recover at the earliest.

**CB/ANAND/**0640

**IRAN-US**

In his first interview with foreign media since taking office, Iran's newly appointed Foreign Minister, Abbas Araqchi, outlined conditions for defusing tensions with the United States. Speaking to a Japanese News agency Araqchi emphasized the importance of lifting sanctions and rebuilding ties with Western countries as crucial steps toward normalizing Iran's international relations. Araqchi stated that improving ties with various global partners is a key priority for the new Iranian government. He called for overcoming obstacles and unlocking new avenues for economic and trade cooperation, despite ongoing US sanctions.

Regarding US-Iran relations, Araqchi noted that Iran is open to managing tensions with Washington and reviving the 2015 nuclear deal. However, he stressed that this would only be possible if the US and European countries abandon their "hostile approach" toward Iran.

"In my foreign policy address to the Islamic Consultative Assembly, I highlighted the crucial objective of lifting sanctions, particularly unilateral ones, through earnest, focused, and time-bound negotiations while

upholding the nation's fundamental principles," Araqchi explained.

The foreign minister outlined a strategy to boost Iran's international ties while navigating US sanctions. He emphasized the need to transcend obstacles hindering our mutual interests and prioritize our vital needs," suggesting that by comprehensively evaluating the current landscape, Iran can forge constructive partnerships to drive progress and prosperity.

**SHIVRAJ - KISAN SAMVAD**

Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan has said that government is committed to doubling the income of farmers and increasing crop productivity. Addressing the farmers in Patna during Kisan Samvad, Mr. Chouhan said, all resolutions of Prime Minister Narendra Modi regarding farmers, are being fulfilled by providing cheap loans through Kisan Credit Cards and ensuring a fair price for the produce with MSP. Expressing his concern over the adverse impact of climate change on agriculture, Mr. Chouhan said the government is promoting resilient seeds with high yield and short-duration varieties.

**(S/B- SHIVRAJ SINGH CHOUHAN IN GNR MAIL)**

Mr. Chouhan said there is huge potential in the state for the production of fox nut (makhana), maize, tea, honey, Katarni rice, and Magahi paan, and farmers can earn good revenue from their export.

**DHANKHAR - CRIMINAL JUSTICE SYSTEM**

Vice-President Jagdeep Dhankhar has said that the three new criminal laws have dismantled the colonial legacy and empowered the criminal justice system in the country. Addressing the students and faculty members of the National Forensic Science University in Gandhinagar today, the Vice President underscored the pivotal role of forensic science in the contemporary legal system. Mr. Dhankhar said forensic science is not merely a technical field but a cornerstone of the criminal justice system of the nation. Mr. Dhankhar said the criminal justice system of the country defines its democracy and its growth as a nation. The Vice President also highlighted the role of forensic science in delivering justice and strengthening the rule of law.

Earlier, the Vice President planted a tree at the University. Later, Mr.

Dhankhar will attend the Dharma Dhamma International Conference at Gujarat University in Ahmedabad. Gujarat Governor Acharya Devvrat and Chief Minister Bhupendra Patel will also be present on the occasion.